క్లుప్తంగా

25న నెల్లూరులో బౌద్ధ ధర్మ స్వీకారోత్సవం

కలువాయి: నెల్లూరులోని బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో 25న బౌద్ధ ధర్మ స్వీకారోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు ఏడీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇంగిలాల రామచంద్రరావు తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు మానసిక బానిసత్వం నుంచి బయట పడాలన్నా, సాంస్కృతిక సమైక్యతను సాధించాలన్నా బౌద్ధ ధర్మాన్ని స్వీకరించాలన్నారు. ఈ నెల 25న నిర్వహిస్తున్న బౌద్ధ ధర్మ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రేపు ఉపకరణాలకు లబ్ధిదారుల ఎంపిక శిబిరం

కలువాయి: దివ్యాంగులు, వృద్ధులకు అవసరమైన ఉపకరణాల ఇచ్చేందుకు లబ్ధిదారుల ఎంపిక శిబిరాన్ని సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్టు ఎంపీడీవో డీవీ నరసింహారావు తెలిపారు. సదరం సర్టిఫికెట్, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, యూడీఐడీ కార్డు, 2 పాస్‌పోర్టు సైజు ఫొటోలు తీసుకు రావాలని పేర్కొన్నారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి

సైదాపురం: అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని దళిత బహుజన ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. వారు శనివారం సైదాపురంలోని ఆస్పత్రి కూడలిలో ఉన్న బాబూ జగ్జీవన్‌రావు, బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బొడ్డ ప్రసాద్, ఎం.పెంచలయ్య, కె.రమణయ్య, సుబ్బయ్య, మణి పాల్గొన్నారు.

గణితానికి శ్రీనివాస రామానుజన్ సేవలు మరువలేనివి

గూడూరు రూరల్ : గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలు మరువలేనివని ఎస్‌కేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ శివప్రసాద్ తెలిపారు. కళాశాలలో శనివారం జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. శ్రీనివాసరామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు నారాయణరాజు, శ్రీధర్‌శర్మ, రవిరాజు, లక్ష్మీ, మైమూన్, శైలజ, హిమబిందు పాల్గొన్నారు.

నేరాల అదుపునకు చర్యలు

గూడూరు రూరల్ : నేరాల అదుపునకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని గూడూరు డీఎస్పీ వీవీ రమణకుమార్ తెలిపారు. ఆయన శనివారం గూడూరు రెండో పట్టణ పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ రెండో పట్టణం విస్తరిస్తోందని, ఈ క్రమంలో పటిష్ట చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎన్‌సీసీ కేడెట్స్‌కు శిక్షణ శిబిరం

కోట : విద్యానగర్ ఎన్‌బీకేఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో శనివారం ఎన్‌సీసీ వార్షిక శిక్షణ శిబిరం ప్రారంభమైంది. వారం రోజుల పాటు జరగనున్న శిబిరంలో వివిధ కళాశాలల నుంచి 450 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని ప్రిన్సిపాల్ చంద్రశేఖరరెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు డ్రిల్, నావెల్ ఓరియంటేషన్, ఫైరింగ్, సాంస్కృతిక కార్యక్రమాలపై శిక్షణ ఇస్తామన్నారు. క్యాంప్ కమాండెంట్ గణేష్ గొడంగవే, సబ్‌లెఫ్టినెంట్ మల్లికార్జునరెడ్డి, ట్రైనింగ్ ఆఫీసర్ మాధవయ్య, కళాశాల కోఆర్డినేటర్ రాజేష్ పాల్గొన్నారు.

స్మార్ట్ కీలతో చోరీల నివారణ

నాయుడుపేట టౌన్: స్మార్ట్ కీలను వినియోగించడం వల్ల చోరీలను నియంత్రించవచ్చని డీఎస్పీ చెంచుబాబు, సీఐ బాబీ తెలిపారు. వారు శనివారం ఆలయాలు, మసీదులు, చర్చిల నిర్వాహకులతో సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ స్మార్ట్ తాళాలు వేయడం వల్ల ఎవరైనా దుండగులు పగులగొట్టేందుకు ప్రయత్నిస్తే అలారం మోగుతుందన్నారు. తద్వారా దుండగులను పట్టుకోవచ్చని వెల్లడించారు.

చెరువు నీటిని తగ్గించాలని రైతుల ఆందోళన

వాకాడు : దాదాపు 350 ఎకరాల్లో నాట్లు వేసుకోవడానికి అదును తప్పుతుందని, కల్లూరు చెరువు నీటిని తగ్గిస్తే నాట్లు వేసుకుంటామని వాకాడు, జంజాలపాడు రైతులు కోరారు. వారు శనివారం చెరువు వద్ద ఆందోళన చేశారు. రైతు గురవయ్య మాట్లాడుతూ చెరువు ఎగువ భాగంలో అందరూ ఎకరా లోపు భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతులు ఉన్నారని తెలిపారు. పంట సాగు చేస్తేనే పూట గడుస్తుందన్నారు. అధికారులు తమ బాధను గుర్తించి ఆదుకోవాలన్నారు. వారితో అధికారులు చర్చలు జరిపారు.

దొంగల అరెస్టు

వెంకటగిరి రూరల్: గుడిలో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసి రూ.1.98 లక్షల బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్టు వెంకటగిరి సీఐ ఏవీ.రమణ తెలిపారు. డక్కిలి మండలం దగ్గవోలులోని తాళ్లమ్మ ఆలయంలో గత నెల 20న చోరీ జరిగినట్టు డక్కిలి పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్‌ఐ శివశంకర్‌రావు దర్యాప్తు చేపట్టి డక్కిలి మండలం మాధవాయిపాళెం సమీపంలోని తెలుగుగంగ కాలువ వద్ద ఒకరిని అదుపులోకి తీసుకొని విచారించారు. అతను ఆలయాల్లో చోరీకి పాల్పడుతున్నట్టు గుర్తించారు. అతని సమాచారం మేరకు వైఎస్సార్ జిల్లా ఒంటిమిట్ట మండలం మాధవరానికి చెందిన గురునాథం, బ్రహ్మయ్యను అరెస్టు చేసినట్టు సీఐ తెలిపారు. వారి నుంచి రూ.1.98 లక్షల విలువైన 299 గ్రాముల వెండి, 21.790 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.6 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. సాయి కుమార్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. డక్కిలి ఎస్‌ఐ శివశంకర్ పాల్గొన్నారు.

కలువాయి : కేక్ కట్‌చేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, డక్కిలి: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, అన్నదానం చేస్తున్న నేదురుమల్లి







జగనన్నతోనే పేదల సంక్షేమం

- ఘనంగా వైఎస్.జగన్ జన్మదిన వేడుకలు
- పెద్ద ఎత్తున పేదలకు అన్నదానం
- రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ
- రక్తదానం చేసిన నేతలు, కార్యకర్తలు



సైదాపురంలో కేక్‌ను కట్ చేస్తున్న నేదురుమల్లి

సైదాపురం/కలువాయి/వెంకటగిరి రూరల్/డక్కిలి : జననేత జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆకాంక్షించారు. జగనన్న జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. కేకులు కట్ చేసి పంచిపెట్టారు. పేదలకు అన్నదానం చేశారు. ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పలుచోట్ల యువకులు రక్తదానం చేశారు. జగనన్న హయాంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేసుకున్నారు. అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు.

- సైదాపురంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ యాదవ్, మర్లపూడిలో చీర్ల భాస్కర్‌రెడ్డి, చీర్ల వెంకురెడ్డి ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఇందులో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్లు శ్రీనివాసులురాజు, నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ భాస్కర్, సొసైటీ మాజీ అధ్యక్షుడు మోహన్‌రావు, గోగినేని శివకుమార్, సర్పంచ్ శారద, నేతలు మాల కొండారెడ్డి, నలమారు రామ్‌గోపాల్‌రెడ్డి, అబ్బిరాజు, విజయభాస్కర్‌రెడ్డి, ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి, వరదబండి వెంకటేష్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రాజశేఖర్ నాయుడు, ఉపసర్పంచ్ శివకుమార్, ఎంపీటీసీలు ఈశ్వరరాజు, పద్మ, వెంకటరమణయ్య, శ్రీనివాసులు, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.
- కలువాయిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీదేవి, సర్పంచ్ దేచూరు పెంచలమ్మ, సొసైటీ చైర్మన్ చల్లా సుబ్బరామిరెడ్డి కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి చేసిన సేవలను కొనియాడారు. వెరుబొట్లపల్లిలో మండల ఉపాధ్యక్షుడు పంగా పెంచలనరసారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు.
- వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో వైఎస్సార్‌సీపీ జిల్లా సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ సేతరాసి బాలయ్య, 4వ వార్డు కౌన్సిలర్ అరి శంకరయ్య ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పోలేరమ్మ ఆలయ మాజీ చైర్మన్ పులి ప్రసాద్‌రెడ్డి,



వెంకటగిరి రూరల్ : నేదురుమల్లి నివాసంలో సంబరాలు జరుపుకుంటున్న నేతలు

జేసీఎస్ కన్వీనర్ ఎం.వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు ఆరిశంకరయ్య, ఆటంబాకం శ్రీనివాసులు, సుబ్బారావు, వహిదా, కందాటి కళ్యాణి, యస్థానిబాషా, రాజారెడ్డి, తలపల మల్లికార్జున్, బాబు, నరేష్, జలగం కామక్షి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

- డక్కిలిలో సర్పంచ్ శనగ వేమక్క ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దేవునివెల్లంపల్లి రోడ్డు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సంక్షేమ ప్రదాత జగనన్న



వాకాడులో కేక్ కట్‌చేస్తున్న నేతలు

చిల్లకూరు / కోట / చిట్టమూరు (చిల్లకూరు) / గూడూరు రూరల్/వాకాడు : పేదల సంక్షేమమే ధ్యేయంగా ఐదేళ్లు పరిపాలన సాగించిన గొప్ప మనిషి మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తెలిపారు. గూడూరులోని బనిగేసాహెబ్‌పేటలో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద శనివారం జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మేరగి మురళీధర్ మాట్లాడుతూ ఊపిరి ఉన్నంత వరకు పేదల కోసం పనిచేసిన వ్యక్తి దివంగత వైఎస్సార్ అని, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించిన గొప్ప నేత జగనన్న అని కొనియాడారు. నేడు రాష్ట్రంలో పేదలకు ఒక్క పథకం కూడా అందలేదన్నారు. దోచుకో, దాచుకో అన్న చందాన కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అక్రమ మద్యం వ్యాపారం, ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోందని ఆరోపించారు. అనంతరం గూడూరు ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసారు. కార్యక్రమంలో ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, బత్తిన విజయకుమార్, మల్లు విజయకుమార్‌రెడ్డి, కోడూరు మీరారెడ్డి, కన్వీనర్లు బొమ్మిడి శ్రీనివాసులు, సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంపీపీ దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, గూడూరు ఎంపీపీ బూదూరు గురవయ్య, వాయిగండ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

- కోట మండలంలోని కొత్తపాళెంలో వైఎస్సార్ సీపీ నాయకుడు నేదురుమల్లి హరీష్‌చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సర్పంచ్ బందిల ప్రసన్న, గాలి శ్రీనివాసులురెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు. గూడలిలో వేమారెడ్డి షనీల్‌రెడ్డి, భక్తవత్సల్‌రెడ్డి, ఉపసర్పంచ్ విజయసారథిరెడ్డి కేక్‌కట్ చేశారు. ఊనుగుంటపాళెంలో ఎంపీపీ దాసరి అంజమ్మ, సర్పంచ్ చెంగయ్య, కోటారెడ్డి, నాగూర్‌యాదవ్ కేక్‌కట్ చేశారు.
- చిట్టమూరులో వైస్ ఎంపీపీ బద్దిగ వెంకటరమణయ్య ఆధ్వర్యంలో జగనన్న పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. చిట్టమూరు ఉప సర్పంచ్ ధనలక్ష్మీ, నాయకులు అక్కెం మునెయ్య, ప్రసాద్, శ్రీనివాసులు వినోద్, మణికుమార్, రమణయ్య, ఎం రమణయ్య తదితరులు పాల్గొన్నారు.
- గూడూరు రూరల్ పరిధిలోని పురిటిపాళెంలో వైఎస్సార్ సీపీ నాయకుడు దయాకర్ ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సురేష్, క్రిష్ణ, సుదర్శన్, మాధవ్ పాల్గొన్నారు.
- వాకాడులో వైఎస్సార్‌సీపీ నేత కొడవలూరు దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అశోక్ స్తంభం కూడలిలో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేదురుమల్లి హిమకుమార్‌రెడ్డి, పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, దువ్వూరు భాస్కర్‌రెడ్డి, వాకాటి జనార్దన్‌రెడ్డి, గూడూరు సుధాకర్‌రెడ్డి, నెల్లూరు పెంచలరెడ్డి, దొరువుకట్ట రమణారెడ్డి, షేక్ రియాజ్, వాకాటి రవి, సురేంద్రరెడ్డి, పి.బాలకృష్ణ, బందిలి వెంకటయ్య, అల్లం క్రాంతి, రాయిపు రవీంద్ర, షేక్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.







కోట: కొత్తపాళెంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు, గూడూరు రూరల్ : పురిటిపాళెంలో కేక్ కట్ చేస్తున్న నేతలు, చిట్టమూరులో కేక్ కట్ చేసి సంబరాలు

రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియా

- రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు
- అమాయకులపై అక్రమ కేసులు
- ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన నేదురుమల్లి



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

సైదాపురం: మైనింగ్ మాఫియాతో కార్మికులు వీధిన పడ్డారని వైఎస్సార్ సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సైదాపురంలో జగనన్న పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలుచేస్తోందని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయిస్తోందని విమర్శించారు. రాపూరు మండలానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు 2012లోనే భూమిని కొనుగోలు చేశాడన్నారు. 2014లో టీడీపీ ప్రభుత్వ హయంలోనే 9 శాఖల అధికారులు, కలెక్టర్ అనుమతితో చేపల చెరువు ఏర్పాటుచేసుకున్నాడని తెలిపారు. ఇప్పుడు ఆ భూమి ప్రభుత్వ భూమి అని పేర్కొంటూ కంచె తొలగించడం అన్యాయమన్నారు. సైదాపురం మండలంలోని గనులను మూసి వేశారని, దీంతో కార్మికులకు పనిలేక వీధిన పడ్డారని ఆరోపించారు. ఖనిజాన్ని అక్రమంగా రవాణా చేస్తూ రూ.కోట్లు ఆర్జిస్తున్నారని దుయ్యబట్టారు. అన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని, తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని, ఎవరూ అధైర్య పడొద్దన్నారు.

పరామర్శలు



రాజేష్‌ను పరామర్శిస్తున్న కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట టౌన్ : ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నాయుడుపేటకు చెందిన సోషల్ మీడియా యాక్టివిస్టు రాజేష్‌ను శనివారం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ నారాయణరెడ్డి, విష్ణురెడ్డి, మీజూరు బాల, వంశీ తదితరులు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీకి..



పెంచలరెడ్డిని పరామర్శిస్తున్న నేదురుమల్లి

రాపూరు: వైస్ ఎంపీపీ పోలంరెడ్డి పెంచలరెడ్డిని శనివారం వైఎస్సార్ సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. పోలంరెడ్డి పెంచలరెడ్డి ఇటీవల గుండెకు స్టెంట్ వేసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న నేదురుమల్లి సిద్ధవరం చేరుకుని ఆయనను పరామర్శించారు. దందోలు నారాయణరెడ్డి, కలపాటి మధుసూదన్ రెడ్డి, గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి రూ.20 లక్షలు

కలువాయి: మండలంలోని రామన్నగారిపల్లి గిరిజన కాలనీ నుంచి చింతలపాళెం వరకు మెటల్ రోడ్డు నిర్మాణానికి రూ.20 లక్షలను ఐటీడీఏ మంజూరు చేసిందని పంచాయతీరాజ్ డీఈ ఏడుకొండలు తెలిపారు. ఆయన శనివారం రోడ్డు నిర్మించాల్సిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఒకటిన్నర కిలోమీటర్ల రోడ్డుకు రూ.12 లక్షలు, కాజ్‌వేకు రూ.8 లక్షలు మంజూరైనట్టు తెలిపారు. త్వరలోనే పనులు చేపడతామన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

సైదాపురం: భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రమాదేవి తెలిపారు. మలిచేడులో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

తొగరాముడిలో రెవెన్యూ సదస్సు

దొరవారిసత్రం : మండలంలోని తొగరాముడి గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని, పాస్ పుస్తకాలు, 1బీ అడంగళ్లలో పేర్లు మార్చాలని, సర్వే సమస్యలు తీర్చాలని పలువురు రైతులు అర్జీలు అందజేశాయి. కార్యక్రమంలో మండల సర్వేయర్ నాగరాజు, ఆర్ఐ ప్రవీణ్‌రాయల్ పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు : మండలంలోని మోమిడి సచివాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాసులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలు సమస్యలపై 70 వినతులు వచ్చినట్లు తెలిపారు.

డక్కిలిలో..

డక్కిలి: లింగసముద్రంలో శనివారం తహసీల్దార్ శ్రీనివాసులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రజలు వివిధ సమస్యలపై 51 అర్జీలు అందజేశారని పేర్కొన్నారు. సర్పంచ్ వెంకటసుబ్బయ్య, వీఆర్వో విజయ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కలయిక

కోట : విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో శనివారం 1995 బ్యాచ్ బీటెక్ విద్యార్థులు సమావేశమయ్యారు. కళాశాలలో సందడి చేశారు. నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, కిషందర్, కోఆర్డినేటర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి జగనన్న



దొరవారిసత్రంలో నాయకులకు కేక్‌ను తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య

- పేదల సంక్షేమమే ధ్యేయంగా వైస్సార్ సీపీ ఐదేళ్ల పరిపాలన
- ఘనంగా వైఎస్.జగన్ జన్మదిన వేడుకలు
- దోచుకో.. దాచుకో చందాన కూటమి ప్రభుత్వం తీరు
- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ కామిరెడ్డి



దొరవారిసత్రం : వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి, డీసీసీబీ మాజీ చైర్మన్ కామిరెడ్డి



నాయుడుపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే, నాయకులు

దొరవారిసత్రం/నాయుడుపేట టౌన్/పెళ్లకూరు/తడ/ఓజిలి/సూళ్లూరుపేట : ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి ఇసుక, గ్రావెల్, మట్టి తదితర సహజ వనరులను కూటమి ప్రభుత్వం దోచుకుంటోందని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆరోపించారు. దొరవారిసత్రం, నాయుడుపేట, పెళ్లకూరులో మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ పెంపు తప్ప ఏ ఒక్క పథకాన్నీ అమలుచేయలేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌లు అందజేశారని, అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన మంజూరు చేశారని గుర్తు చేశారు. నాడు–నేడుతో పాఠశాలలు, ప్రభుత్వాస్పత్రుల అభివృద్ధి, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంపు, రైతు భరోసా తదితర పథకాలు అమలుచేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నల్లరెడ్డి సురేష్‌రెడ్డి, అల్లూరు రాహుల్‌రెడ్డి, గోవర్ధన్, ప్రసాద్, రాజ గోపాల్, రాఖేష్, మాజీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఏఎంసీ మాజీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మీ, మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, బైనా మల్లికార్జున రెడ్డి, కటకం జయరామయ్య, కలికి మాధవ రెడ్డి, గంధవళ్లి సిద్దయ్య, చదలవాడ కుమార్, దారా రవి, పాలేటి నాగర్జున, మెస్ భాస్కర్‌రెడ్డి, ఈదా రత్నశ్రీ, పేర్నాటి రాహుల్, పెళ్లకూరు ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రిస్కిల్లా, వైస్ ఎంపీపీ సుధారాణి, సర్పంచ్ హరిబాబురెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరత్నం, సచివాలయ కన్వీనర్ రఘునాయుడు, అనీల్ కుమార్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, మోహన్, కృష్ణయ్య, బాలసుబ్రమణ్యం, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

- తడలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కె.ఆర్ముగం ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బజారు సెంటర్‌లో కేకును ఆంబాకం మునుస్వామిరెడ్డి కట్ చేసి పంచిపెట్టారు. పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు ఆర్‌కే సుందర్ రెడ్డి, నాగరాజారెడ్డి, వాసు మొదలియార్, మురుగన్, శశికుమార్, రమణయ్య, చిన్నప్పన్, జయకుమార్‌రెడ్డి, తిరుమలైరెడ్డి, నందారెడ్డి, రమేష్‌రెడ్డి, పార్తీపన్, ఏళయ్య, మురళి, గుణ పాల్గొన్నారు.
- ఓజిలిలో వైఎస్సార్ సీపీ మండల కన్వనర్ పాదర్తి హరనాథ్‌రెడ్డి, మహిళ అధ్యక్షురాలు ప్రవీణ ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, హరనాథ్‌రెడ్డి, సుబ్బారావు యాదవ్, దామోదర్‌రాజు, వెంకటసుబ్బరాజు, ఖాదర్‌బాషా, ప్రభాకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.
- సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వినాయకుడి గుడి సెంటర్, షార్‌వై జంక్షన్, మన్నారుపోలూరు ప్రాంతాల్లో జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా బస్టాండ్ సెంటర్‌లోని గాంధీ విగ్రహం వద్ద ఎంపీపీ అల్లూరు అనీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు.





తడ : జగనన్న పుట్టిన రోజు సంబరాల్లో నాయకులు, ఓజిలిలో కేక్‌కట్ చేస్తున్న పాదర్తి హరనాథ్‌రెడ్డి



సూళ్లూరుపేట: కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ అల్లూరు అనీల్‌కుమార్‌రెడ్డి



వినాయకుడి గుడి సెంటర్‌లో అన్నదానం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి

విద్యార్థులు గణితంపై మక్కువ పెంచుకోవాలి



గణిత నమూనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

కోట : స్థానిక శ్రీప్రగతి విద్యానికేతన్‌లో శనివారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు పలు గణిత నమూనాలు ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ కిషోర్ గణిత దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు గణితంపై మక్కువ పెంచుకోవాలని సూచించారు.

సన్మానం



భావన్‌ను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే, నేతలు

నాయుడుపేట టౌన్ : వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన కాళహస్తి భావన్ అనుదీప్‌ను శనివారం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి సన్మానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

శాస్త్రోక్తంగా ఊంజల్ సేవ

రాపూరు : పెంచలకోనలో శనివారం సాయంత్రం పెనుశిల లక్ష్మీనరసింహ స్వామికి ఊంజల్ సేవను శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి, చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను తిరుచ్చిపై కొలువుదీర్చారు. అనంతరం సహస్ర దీపాలంకరణ మండపానికి తీసుకువచ్చి ఊంజల్ సేవ చేపట్టారు. సాయంత్రం పూలంగి సేవ చేశారు.

ఆయకట్టు చైర్మన్‌గా దామెర

పెళ్లకూరు: స్వర్ణముఖి సిస్టమ్ ఆయకట్టు చైర్మన్‌గా భీమవరానికి చెందిన దామెర ప్రసాద్‌నాయుడు, వైస్ చైర్మన్‌గా జీ శేఖర్‌నాయుడు, డైరెక్టర్లుగా కే గురవయ్య, వీ హరిబాబునాయుడు, రాజగోపాల్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మురళీకృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు కృష్ణయ్య తదితరులు అభినందించారు.

కార్గోలో డోర్ డెలివరీ సేవలు

వెంకటగిరి రూరల్ : ఆర్టీసీ కార్గో ఆధ్వర్యంలో డోర్ డెలివరీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు వెంకటగిరి డిపో మేనేజర్ రామకృష్ణ తెలిపారు. ఆర్టీసీ డిపో కార్యాలయంలో శనివారం డోర్ డెలివరీ మాసోత్సవాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్రిస్మస్, న్యూయర్, సంక్రాంతి పండుగలకు బంధువులు, స్నేహితులకు బహుమతులను ఆర్టీసీ కార్గో ద్వారా ఇంటి వద్దకే పంపించవచ్చన్నారు. అనంతరం ఆర్టీసీ డోర్ డెలివరీ సేవల కరపత్రాలు ఆవిష్కరించారు.

చట్టాలపై అవగాహన అవసరం

నాయుడుపేట టౌన్ : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నాయుడుపేట జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సంయుక్త తెలిపారు. పట్టణంలోని విక్రమ్ జూనియర్ కళాశాలలో శనివారం న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులకు చట్టాలపై వ్యాస రచన పోటీలను నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. బార్ అధ్యక్షుడు పసల గంగాప్రసాద్, న్యాయవాదులు పసల చెంగయ్య, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

కేబీపల్లి మాజీ సర్పంచ్ మృతి



రమణయ్య (ఫైల్)

డక్కిలి : మండలంలోని కేబీపల్లి (తూర్పుపల్లి) మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కొత్తాపు రమణయ్య (77) శనివారం రాత్రి మృతి చెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శనివారం పరిస్థితి విషమించి మృతిచెందారు.